## తెలుగు సంస్కృతి, సంక్రాంతి ముగ్గులే ఆనవాళ్ళు కీసర సంతోష్ రెడ్డి



మోతె , జనవరి 14 విశ్వంభర,

బుధవారం మండల పరిధిలోని రాఘవ పురం రోడ్డు గ్రామ పంచాయతీ లో గ్రామ పంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు సంక్రాంతి ముగ్గులే ఆనవాళ్ళు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డిగ అన్నారు. గ్రామ పంచాయితీ పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలలో పాల్గొని విజయం సాధించిన మహిళలకు ముఖ్య అతిథిగా హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి ప్రధమ , ద్వితీయ , తృతీయ బహుమతులతో పాటు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోల లింగయ్య గౌడ్, ఉప సర్పంచ్ తాటికొండ సుజిట్ రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తప్పుల తడకగా మున్సిపాలిటీ ఓటర్ లిస్ట్

- అధికారుల నిర్లక్ష్యమే కారణం అంటున్న ఓటర్లు.....
- సీరియల్ ప్రకారం ఇవ్వాలని బిజెపి జిల్లా ప్రచార కార్యదర్శి బాలినే జగన్ డిమాండ్...




నర్సంపేట జనవరి 14 విశ్వంభర,

నర్సంపేట పట్టణంలో 24 వార్డులుగా ఉన్నటువంటి మున్సిపాలిటీ నర్సంపేట ఇప్పుడు 30వార్డులుగా ప్రకటించిన అధికారులు దానిలో భాగంగా బుధవారం రోజు 20 వార్డ్ ఓటర్ లీస్ట్ పరిశీలించగా తండ్రి తల్లి ఒక కాడ ఉంటే కొడుకు ఇంకో కాడ సీరియల్ ఇంటి నెంబర్లతో రావాల్సిన ఓటర్ లిస్టులో నా ఓటు ఎక్కడున్నదని వెతుక్కోవడం జరుగుతుంది. ఓటు అసలు ఉందా లేదా అన్న అయోమయంలో ఓటర్స్ సుమారుగా మ్యారేజ్ అయిన వారి ఓట్లు 20వ వార్డులో 16 ఉన్నాయి. డెత్తులు సుమారుగా 25 మంది ఉన్నారు డబుల్ ఓటర్స్ 15 ఉన్నాయి ఇంత మల్టీ గా ప్రింట్ చేయడం, వరంగల్ లో నివాసముండే వారి పేర్లు కూడా ఇక్కడ రావడం హాస్యాస్పదంగా ఉంది. మహారాష్ట్రలో ఉన్న వారి ఓటర్స్ కూడా ఇక్కడ రావడం అంటే బి ఎల్ వో లు ఏ విధంగా పనిచేస్తున్నారో అధికారులు ఆలోచన చేయాలి ఎక్కడో 1-500 ఎక్కడో 1-680 ఎక్కడో 1-700 అంతా గజిబిజి ఇప్పటికైనా అధికారులు స్పందించి ఓటర్ లిస్టు సీరియల్గా వచ్చే విధంగా ఎక్కడ స్టార్ట్ అవుతుందో ఎక్కడ ఎండ్ అవుతుందో సీరియల్ ప్రకారంగా ఇవ్వాలని చెప్పేన. బిజెపి జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నే జగన్ కోరడమైనది.

## ఫిబ్రవరి మొదటి వారంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు



పరకాల/గీసుకొండ జనవరి 14 విశ్వంభర,

గీసుకొండ మండలం ఎలుకుర్తి హవేలీ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో ఫిబ్రవరి మొదటి వారంలో వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం రోజు గ్రామస్తులతో ముఖ్య సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల పురుషోత్తమ చారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ బ్రహ్మోత్సవాలకు సహకరించి విజయవంతం చేయాలని వారు సూచించారు. అనంతరం పలు సలహా సూచనలు బ్రహ్మోత్సవాల గురించి చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అర్చకులు సతీష్ చారి, రాజు చారి, కమిటీ అధ్యక్షులు బొమ్మినేని నారాయణరెడ్డి, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ,ప్రజాప్రతి నిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి మారుపేరు షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ

- కామారెడ్డిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కామారెడ్డి ,జనవరి 14, ( విశ్వంభర, జిల్లా ప్రతినిధి)



ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధియే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ స్పష్టం చేశారు. బుధవారం కామారెడ్డి పట్టణంలోని 6వ వార్డు పరిధిలో గల షబ్బీర్ అలీ కాలనీలో ఆయన విస్తృతంగా పర్యటించి. సుమారు 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి అభివృద్ధి పనులను ప్రారంభించారు. కాలనీ రూపురేఖలు మార్చేలా అభివృద్ధి పనులు ఈ పర్యటనలో భాగంగా షబ్బీర్ అలీ కాలనీవాసుల కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. తక్షణమే సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుడుతూ సీసీ రోడ్లు 25 లక్షల రూపాయల నిధులతో కాలనీలో నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన. డ్రైనేజీ పనులకు10 లక్షల రూపాయలతో మురుగునీటి కాలువల నిర్మాణ పనులు ప్రారంభం. కాలనీలో నెలకొన్న విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు కొత్త విద్యుత్ స్తంభాలు మరియు వీధి దీపాలను మంజూరు చేశారు. తాగునీటి వసతి: ప్రజల దాహార్తిని తీర్చేందుకు తన సొంత నిధులతో రెండు బోర్లను ఏర్పాటు చేయడంతో పాటు, గోదావరి జలాల పైప్‌లైన్ పనులను మంజూరు చేయించారు. ఇందిరమ్మ ఇండ్లు మరియు పట్టాల పంపిణీపై హామీ అక్రమంగా ఆక్రమించుకొని పేదలకు కిరాయిలకు ఇచ్చుకున్న వారి పట్టాలను రద్దు చేస్తాం గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో 20 ఎకరాల్లో ఈ షబ్బీర్ అలీ కాలనీని ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేసుకు న్నారు. రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన నేపథ్యంలో, ఈ కాలనీ పై ప్రత్యేక దృష్టి సారించాం. అర్హులైన ప్రతి ఒక్కరికీ పట్టాలు అందజేయడంతో పాటు, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్లను మంజూరు చేస్తాంఅని ఆయన ప్రకటించారు. షబ్బీర్ అలీ శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ. అధికారం ఉన్నా లేకపోయినా నా ప్రాణం ఉన్నంతవరకు కామారెడ్డి ప్రజల సేవలోనే ఉంటాను. గత పాలకులు కాలనీల అభివృద్ధిని విస్మరించారు, కానీ ఇప్పుడు మన ప్రభుత్వం వచ్చింది. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందడమే మా లక్ష్యం. అభివృద్ధి అంటే కేవలం మాటలు కాదు, చేతల్లో చూపిస్తాం. ఈ కాలనీని ఒక మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతాను. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వార్డు కౌన్సిలర్లు మరియు పెద్ద సంఖ్యలో కాలనీ ప్రజలు పాల్గొని షబ్బీర్ అలీ గారికి ఘనస్వాగతం పలికారు. తమ సమస్యలను సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేసినందుకు కాలనీవాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# సంక్రాంతి పండగలు ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి, జనవరి 14, ( విశ్వంభర, జిల్లా ప్రతినిధి)



సంక్రాంతి పండుగను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం భోగి సంబరాలు నిర్వహించారు. ఎస్పీ రాజేష్ చంద్ర కుటుంబ సభ్యులతో పాటు జిల్లా పోలీసులు సంబరాల్లో పాల్గొన్నారు.

### ఎస్పీ ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్

ఎస్పీ కార్యాలయంలో పోలీస్బాస్ రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో కైట్ ఫ్లయింగ్ ఫెస్టివల్ నిర్వహించారు. భోగి మంటను వెలిగించి ప్రజలకు, పోలీస్ సిబ్బందికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మైదానంలో ఏర్పాటు చేసిన పతంగుల పండుగలో అడిషనల్ ఎస్పీ, కామారెడ్డి ఏఎస్పీ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది తమ కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. అందరూ కలిసి రంగురంగుల పతంగులను ఎగురవేస్తూ ఆనందోత్సాహాల మధ్య సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. సంస్కృతి సంప్రదాయానికి ప్రత్యేక పండగలు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబమని ఇలాంటి వేడుకలు పోలీస్ కుటుంబాల మధ్య ఐక్యతను పరస్పర స్నేహాన్ని మరింత బలపేతం చేస్తా అన్నారు. నిరంతరం గూగుల్లో ఉన్నట్లు అయ్యే పోలీస్ సిబ్బందికి తరహా కార్యక్రమాలు మానసిక ఉల్లాసం కొత్త ఉత్సాహాన్ని అందిస్తాయని పేర్కొన్నారు అదేవిధంగా పతంగులు ఎగురవేసే సమయంలో చైనీస్ మాల్యా లేదా నైలాన్ బంజారాడకూడదని సూచించారు అవి పక్షులకు మాత్రమే కాకుండా తీరు అయిన మత్తుగా మారగాయని హెచ్చరించారు. ప్రజలంతా కేవలం నూలు దారం మాత్రమే ఉపయోగించాలని తెస్పి కోరారు పండగలు ఆనందాన్ని పంచాలి తప్ప విషాదాన్ని మిగిల్చకూడదని సాంప్రదాయాలను గౌరవిస్తూ భద్రతా నియమాలను పాటించాలన్నారు ప్రతి కుటుంబం సురక్షితంగా ఆనందంగా ఉండాలని పోలీస్ శాఖ సంకల్పమని ధరించారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి, ఏఎస్పీ చైతన్య రెడ్డి, ఆర్ఐలు సంతోష్ కుమార్ కృష్ణ ఎస్సైలు జిల్లా పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రకృతితో పశు సంపద పెంచాలి ప్రతి ఒక్కరైతు బాధ్యత

నర్సంపేట జనవరి 14 విశ్వంభర,





నర్సంపేట పట్టణం యందు శాంతి సేవా రైతు సంఘం నర్సంపేట ఆధ్వర్యంలో మకర సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని జంతు పశు అందాల పోటీలు నిర్వహించగా నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా అన్ని మండలాల నుండి రైతులు తమ తమ పశు గేదే ఆవు మేక గొర్రె కోడి పిల్లి కుక్క లను రకరకాల అందాలుగా తయారు చేసి తీసుకురాగా న్యాయం నేతలు ప్రధమ ద్వితీయ తృతీయలుగా పేర్కొనడం జరిగింది .పశు జంతు గేదె ఆవు గొర్రె పొట్టేలు కోడి మేక లలో ప్రధమ ద్వితీయ తృతీయ బహుమతులుగా నగదు 4000 3000 రూపాయలు షీల్డ్ శాల్వాలతో సత్కరిస్తూ నూతన సంవత్సర శాంతి సేన రైతు సంఘం క్యాలెండర్ పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో అతిధులు మాట్లాడుతూ గ్రామాలలో పంట పొలాల ప్రకృతి అభివృద్ధి చేస్తూ పశు సంపాదన ఉత్పత్తి పెంచుతూ పాల ప్యాకెట్ నుండి సామాన్య మానవుడు జీవితంలో ఉపయోగపడే ప్రతి ఒక్క వస్తువు తినే పదార్థాలు గ్రామాలలో తయారు చేసుకోవచ్చుగా భావిస్తూ చేయాలని భావించారు సంఘం 1985 నుండి అంచలంచలుగా ఎదుగుతూ ప్రతి ఒక్క సభ్యుడు 70 లక్షల రూపాయల వరకు ఆర్థిక సదుపాయం కలిగిస్తూ పలు కార్యక్రమాలలో సంఘం ముందుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాజీ ఎంపీ పోరిక బలరాం నాయక్ పిసిసి అధ్యక్షులు పెండం రామనంద్ జగన్మోహన్ రెడ్డి రైతు సంఘం శాంతి సేన సలహాదారుడు ఎర్ర యాకూబ్ రెడ్డి వార్డ్ మెంబర్స్ ముల్కల వినోద సాంబయ్య ఎలికంటి విజయ్ బత్తిని రాజేందర్ ఏసిపి పుప్పాల రవీందర్ రెడ్డి శాంతి సేవ రైతు సంఘం అధ్యక్షులు చిలువేరు కుమార స్వామి గౌరవ అధ్యక్షులు ఎర్ర జగన్మోహన్ రెడ్డి కన్వీనర్ చిలువేరు వెంకటేశ్వర్లు కొమ్మాలు బుర్ర మోహన్ రెడ్డి రేమిడి శ్రీనివాస్ రెడ్డి తౌటి వెంకట్ నారాయణ చింతల సాంబ రెడ్డి మండల సారంగం భోగిని బోయిని రాజేందర్ చిలువేరు కొమురయ్య చింతల సాంబ రెడ్డి ఓరుగంటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు..

# డాక్టర్ పి.లావణ్య మృతికి కారణమైన వారికి ఉరిశిక్ష వేయాలి

## జోగులాంబ గద్వాల జిల్లా స్వేరోస్ డిమాండ్

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి విశ్వంభర, 14/01/26



జోగులాంబ గద్వాల జిల్లాలో అలంపూర్ తాలూకాలో జల్లాపురం గ్రామానికి చెందిన డాక్టర్ పి లావణ్య ఆత్మహత్య చేసుకుని చనిపోవడం జరిగింది ఆ కుటుంబానికి జోగులాంబ గద్వాల జిల్లా స్వేరోస్ టీంతరఫున ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగింది. డాక్టర్ పి.లావణ్య మృతి కుల పిచ్చి ఎక్కువై ప్రణయ్ తేజ అనే కుల రాక్షసుడు కేవలం దళిత మాదిగ బిడ్డ అయినందున పి లావణ్యను ప్రేమించినట్టు నటించి లావణ్యను వాడుకొని ఆమెను ఆత్మహత్య చేసుకునే విధంగా తయారుచేసి ఆమె మృతికి కారకుడైన ప్రణయ్ తేజకు ఉరశిక్ష వేయాల్సిందని జోగులాంబ గద్వాల జిల్లా స్వేరోస్ డిమాండ్ చేయడం జరిగింది. నేటి కాలంలో ఈ కుల అహంకార మదంతో తిరుగుతున్న ఈ అడవి రాక్షసుడైన ప్రణయ్ తేజని రెండు నెలల్లో ట్రైల్ కంప్లీట్ చేసి ఉరిశిక్ష వేయాల్సిందని డిమాండ్ చేయడం జరిగింది. డాక్టర్ లావణ్య కుటుంబానికి ప్రభుత్వ సహాయం 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలి అదేవిధంగా ఆ కుటుంబంలో ఒకరికి గవర్నమెంటు ఉద్యోగం కల్పించాలి అదేవిధంగా మూడెకరాల భూమి కూడా మంజూరు చేయవలసిందని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా స్వేరోస్ అధ్యక్షులు బండారి సునంద్, స్వేరో స్పోక్స్ పర్సన్ వేమన. స్వేరోస్ రాష్ట్ర నాయకులు దేవన్న, టీచర్ సురేష్ సార్, భీమ్ ఆర్మీ నాయకులు మోజేష్, స్వేరోస్ నాయకులు రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.